ముస్తాబైన శివాలయాలు

- నేడు శివరాత్రి పర్వదినం
- ఆలయాల్లో శివపార్వతుల కల్యాణానికి ఏర్పాట్లు
- ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు

ఆసిఫాబాద్అర్బన్/ఆసిఫాబాద్‌రూరల్: మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాకేంద్రం లోని శివాలయాలతోపాటు వాంకిడి, నంబాల, ఈజ్గాం శివమల్లన్న, బూర్గుడ, గుండి, చిర్రకుంట ఆలయాలు విద్యుత్ కాంతులతో ముస్తాబయ్యాయి. జిల్లాకేంద్రంలోని సందీప్‌నగర్ శివాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లోక కల్యాణార్థం, విశ్వ శాంతి కోసం రాత్రి 6.30 నిమిషాలకు శివ పార్వ తుల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. పట్టణంలోని శ్రీ బాలేశ్వరస్వామి ఆలయం, సాం బశివాలయం, బూర్గుడ శివపంచాయతన క్షేత్రాలు విద్యుద్దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎలాం టి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు పూర్తి ఏర్పాటు చేశారు. సందీప్‌నగర్ శివాలయంలో నిర్వ హించే కల్యాణ మహోత్సవానికి సాయంత్రం 4 గం టలకు స్థానిక శివకేశవ మందిరం నుంచి ఉత్సవ విగ్రహాలతో బ్యాండ్‌మేళా, బాజాభజంత్రీలతో శోభాయాత్ర చేపట్టి, ఆలయ ఆవరణలో శివపార్వ తుల కల్యాణం కనుల పండువగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. శివరాత్రి సందర్భంగా సోమవారం పట్టణంలోని పూలు, పండ్లు, ఇతర వ్యాపార సముదాయాలు సందడిగా మారాయి. మంగళవారం ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు బుధవారం ఉదయం 8 గంటలకు ఉపవాస దీక్ష విర మణ, అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టను న్నట్లు నిర్వాహకులు తెలిపారు. కల్యాణ మహోత్స వానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొనేలా సోషల్ మీడియా, కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం చేప ట్టారు. జాతరకు వెళ్లే భక్తులకు ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది.


విద్యుత్ కాంతులతో ముస్తాబైన సందీప్‌నగర్ శివాలయం


బూర్గుడలోని శివాలయంలో గర్భగుడి


విద్యుద్దీపాలతో కెరమెరి శివాలయం

పెంచికల్‌పేట్‌లో..

పెంచికల్‌పేట్: మండలంలోని పంచకళపురి క్షేత్రంలో వెలసిన శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయం ముస్తాబైంది. మూడు రోజుల పాటు జాతర నిర్వహించడానికి ఆలయ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాట్లు పూర్తి చేశారు. 18న సుప్రభాతసేవ, రుద్రాభిషేకం, మహానైవేద్యం, మంగళహారతి, భజన కార్యక్రమం, లింగోద్భవ దర్శనం, 19న అమ్మవార్లకు మంగళస్నానం, 20న అగ్నిగుండ ప్రతిష్ఠాపన, శ్రీ వీరభద్రస్వామి వార్లతో ప్రభల ఊరే గింపు నిర్వహించనున్నట్లు ఆలయ పీఠాధిపతి శ్రీ మూలమఠం శివప్రసాద్‌స్వామి తెలిపారు.

విద్యుద్దీపాలతో శివాలయం

కెరమెరి: మండల కేంద్రంలోని శివాలయంతోపాటు నెహ్రూనగర్‌లో ఉన్న శ్రీ వేంకటేశ్వర ఆలయం విద్యుదీపాలంకారంతో ముస్తాబైంది. రెండు ఆల యాల్లో ప్రత్యేక పూజలు కొనసాగనున్నాయి. ఉదయం 11 గంటలకు స్వామివారి ఆలయం నుం చి పల్లకి ఊరేగింపు నిర్వహిస్తారు.

కొత్త కార్మికులను నియమించాలి

రెబ్బెన(ఆసిఫాబాద్): బెల్లంపల్లి ఏరియాలో పనిచే స్తున్న కార్మికులపై పడుతున్న అదనపు పనిభారం తగ్గించి కొత్తవారిని నియమించాలని ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి ఉపాధ్యక్షుడు బయ్య మొగిళి డిమాం డ్ చేశారు. ఏరియాలోని పెండింగ్ కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఏఐటీయూ సీ ఆధ్వర్యంలో జీఎం దేవేందర్‌కు వినతిపత్రం అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియాలో పనిచేస్తున్న కార్మికులకు 2021–22 సం వత్సరపు సీఎంపీఎఫ్ చిట్టీలు వెంటనే ఇవ్వాలని, రిటైర్డ్, మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికుల స్థానంలో కొత్తవారిని నియమించి అధిక పని భారం తగ్గిం చాలని కోరారు. ఎస్‌అండ్‌పీసీ సెక్యూరిటీ గార్డుల సంఖ్య పెంచాలన్నారు. చాలా కాలంగా పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లను పర్మినెంట్ చేయాలని, ప్రొడక్షన్ ఉన్న చోట అవుట్ ఇన్‌పోస్టులకు ప్రత్యేకంగా గార్డు లు నియమించాలన్నారు. దూరప్రాంతాల్లో విధులు నిర్వహించే వారికి వాహన సౌకర్యం కల్పించాల న్నారు. గోలేటి, మాదారం టౌన్‌షిప్‌లో భగీరథ నీటి సరఫరా చేయాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెల 10వ తేదీలోగా వేతనాలు చెల్లించేలా చర్య లు తీసుకోవాలన్నారు. ఆర్గనైజింగ్ కార్యదర్శులు జగయ్య, ఆనంద్, శేషు, నాయకులు కృష్ణమోహన్, ఓదెలు, పోషం, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.


జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

రక్తదాన శిబిరానికి స్పందన

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని కాపు వాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమం త్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం ఈ రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రారం భించగా, యువకులు, పార్టీ శ్రేణులు, ప్రజలు ఉత్సా హంగా ముందుకువచ్చి రక్తదానం చేశారు. అ నం తరం కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షిం చారు. రక్తదానంచేసిన యువకులతోపాటు రక్తం సేకరించడానికి వచ్చిన బ్లడ్‌బ్యాంక్ సంస్థలను అభి నందించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, అభి మానులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న యువకులు, పార్టీ శ్రేణులు

క్లుప్తంగా

అంబేద్కర్ భవనాన్ని త్వరగా పూర్తిచేయాలి


పరిశీలిస్తున్న జెడ్పీటీసీ సంతోష్, ఎంపీటీసీ రాము

రెబ్బెన: మండలంలోని నారాయణపూర్‌లో అసంపూర్తిగా ఉన్న అంబేద్కర్ భవన నిర్మా ణాన్ని త్వరగా పూర్తిచేయాలని జెడ్పీటీసీ సం తోష్ అన్నారు. శుక్రవారం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆయన భవనాన్ని పరిశీలించారు. అనంతరం జెడ్పీటీసీ మాట్లా డుతూ అసంపూర్తిగా ఉన్న అంబేద్కర్ భవన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామ న్నారు. ఆయన స్పందించి.. సీడీపీ నిధుల నుంచి రూ.3 లక్షల మంజూరు చేశారన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని అధికారు లకు సూచించారు. సర్పంచ్ అమృత, ఎంపీటీ సీ దుర్గం రాము, ఉప సర్పంచ్ రవి, పంచాయ తీరాజ్ ఏఈ సుహాస్ ఉన్నారు.

ముగిసిన కంటి వైద్యశిబిరం


కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ దీపిక

కెరమెరి: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో గతనెల 19 నుంచి ప్రారంభమైన కంటి వైద్యశిబిరం శుక్రవారంతో ముగిసింది. 28 రోజుల్లో 2,550 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి వెంక టేశ్, కంటివెలుగు డాక్టర్ కీర్తి, దీపిక తెలిపారు. అవసరమైన 300 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశామని, శస్త్రచికిత్స కోసం 140 మందిని గుర్తించినట్లు పేర్కొన్నారు. సోమవారం నుం చి మెట్టపిప్రిలో కంటి శిబిరం కొనసాగుతుం దని చెప్పారు.

సీసీరోడ్ల పనులను పూర్తిచేయాలి


మాట్లాడుతున్న అధికారులు

కౌటాల: గ్రామాల్లో సీసీ రోడ్ల పనులను సకాలంలో పూర్తిచేయాలని పంచాయతీరాజ్ ఏఈ ఆత్మరాం అన్నారు. ఎంపీడీవో కార్యాల యంలో సర్పంచులతో శుక్రవారం నిర్వహిం చిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మం డలంలోని గ్రామాలకు 34 సీసీ రోడ్లను ప్రభు త్వం మంజూరు చేసిందన్నారు. ఎన్ఆర్ఈజీ ఎస్‌లో రూ.2.50 కోట్ల నిధులు కేటాయించి నట్లు తెలిపారు. కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమా ణాలు పాటించి మార్చి 10లోగా రోడ్ల నిర్మా ణాలు పూర్తిచేసి ఆన్‌లైన్‌లో వివరాలు న మో దు చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ విశ్వనాథ్, ఎంపీడీవో నస్రూల్లాఖా న్, ఎంపీవో పూర్ణిమ, సర్పంచులు పాల్గొన్నారు.

కోరం లేక సమావేశం వాయిదా

కౌటాల: ఎంపీడీవో కార్యాలయంలో శుక్ర వారం నిర్వహించిన మండల సర్వసభ్య సమా వేశం కోరం సభ్యులు లేక వాయిదా వేసినట్లు ఎంపీడీవో నస్రుల్లాఖాన్ తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన సమావేశం మధ్యాహ్నం 12 గంటల వరకు కన్నెపల్లి ఎంపీ టీసీ సభ్యుడు దుర్గం మోతీరాం మినహా మిగ తా ఎంపీటీసీల సభ్యులు గైర్హాజరయ్యారు. సభ్యులు లేక సమావేశాన్ని వాయిదా వేశారు. తిరిగి సమావేశం నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు. ఎంపీపీ విశ్వనాథ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాంతయ్య, తహ సీల్దార్ మునావర్ షరీఫ్, అధికారులు, సర్పం చులు వెళ్లిపోయారు.

కలెక్టర్‌ను కలిసిన ఎంఐఎం నాయకులు

ఆసిఫాబాద్: ఇటీవల కొత్తగా బాధ్యతలు స్వీక రించిన కలెక్టర్ హేమంత్ బోర్కడే సహదేవ్ రావును ఎంఐఎం నాయకులు శుక్రవారం కలె క్టరేట్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండీ సల్మాన్‌ఖాన్, మీర్ కశీఫ్ అలీ, కలాం అన్సారీ, మహ్మద్ పాషా తదితరు లు ఉన్నారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహన

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని ఎల్కపల్లి టీజీబీ ఆధ్వర్యంలో ఖాతాదారులకు డిజిటల్ లావాదేవీలపై మేనేజర్ రాజేశ్వర్‌రావు శుక్ర వారం అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నగదు రహిత లావాదేవీలపై ప్రతిఒక్కరూ అవగాహన పెం చుకోవాలన్నారు. బ్యాంకులో ఖాతాదారులకు అందిస్తున్న ఇన్సూరెన్స్ పథకాల గురించి తెలియజేశారు.

క్రీడలకు నిధులొచ్చాయి


ఖోఖో ఆడుతున్న విద్యార్థులు (ఫైల్)

- జిల్లాలోని 695 పాఠశాలలకు రూ.42.85 లక్షలు
- ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

ఆసిఫాబాద్‌రూరల్: చదువు జ్ఞానాన్ని పెంచితే క్రీడ లు మానసిక దృఢత్వాన్ని కలిగిస్తాయి. విద్యార్థి దశ లో ఇవి అలవాటు కావాలి. అప్పుడే పిల్లలు ఆ రో గ్యంగా, చురుగ్గా ఉంటారు. మారుతున్న పరిస్థితుల వల్ల పాఠశాల విద్యార్థులు క్రమంగా క్రీడలకు దూర మవుతున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల కొరత, క్రీడా మైదానాలు లేకపోవడం, నిధుల లేమితో క్రీడా పోటీల నిర్వహణ భారంగా మారుతోంది. దీన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఈ సంవ త్సరం క్రీడలకు నిధులు మంజూరు చేయడంతో క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

క్రీడలకు నిధులు..

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు ఏటా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిధులు విడుదల చేస్తోంది. వాటితో బోధనోపకరణాలు, చిన్న,చిన్న అవసరాలు సమాకూర్చేందుకు వినియోగిస్తారు. కాని క్రీడలకు ప్రత్యేక నిధులంటూ ఏమి లేవు. విద్యార్థులకు ఆటలపై ఆసక్తి ఉన్నా.. పరికరాలు లేక.. వ్యాయామ ఉపాధ్యాయుల ప్రత్యేక చొరవతో అక్కడక్కడ కొం దరు క్రీడారత్నాలు వెలుగులోకి వస్తున్నారు. ప్రభు త్వం ఈసారి క్రీడాసామగ్రి కొనుగోలు కోసం నిధు లు మంజూరు చేస్తోంది. జిల్లాలోని మొత్తం 695 పాఠశాలలకు గాను రూ.42.85 లక్షలు మంజూరు చేసింది. ప్రాథమిక పాఠశాలకు రూ.5 వేలు, ప్రాథ మికోన్నత ఉన్నత పాఠశాలకు రూ.10 వేల చొప్పున నిధులు వచ్చాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 533గాను రూ.26.65 లక్షలు, ప్రాథమికోన్నత పాఠ శాలు 102కుగాను రూ.10.20 లక్షలు, ఉన్నత పాఠ శాలు 58కుగాను రూ.5.80 లక్షలు, తెలంగాణ మోడల్ స్కూల్ 2కు గాను రూ.20 వేల నిధులు మంజూరయ్యాయి.

క్రీడా వస్తువులు ఇవే..

ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులతో క్రికెట్ బ్యాట్లు, సాఫ్ట్‌బాల్, వికెట్లు, టెన్నిస్‌బాల్, బాస్కెట్ బాల్, ప్లాస్టిక్ చెక్క(ఉడెన్)పుట్‌బాల్, రగ్బీసాఫ్ట్, షాట్‌పుట్ బాల్స్, డిస్కస్ ఫోం, జావిలిన్ పరిక రాలు, ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో అదనంగా రోప్, వాలీబాల్, ఫస్ట్ ఎయిడ్ కిట్లు తదితర వాటి కొనుగోలుకు అవకాశం కల్పించారు.

క్రీడలకు ప్రోత్సాహం



విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సాహం అందించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు క్రీడాసామ గ్రి కొనుగోలు కోసం నిధులు మంజూరు చేసిం ది. అవసరమయ్యే క్రీడ పరికరాలు కొను గోలు చేసి వారిలో నైపుణ్యాలు వెలికి తీయాలి.

– అశోక్, డీఈవో

జాతీయస్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారులు


విష్ణుప్రియ


గోపాలక్రిష్ణ

రెబ్బెన(ఆసిఫాబాద్): శ్రీరాంపూర్‌లో జరుగుతున్న 41వ బాల్‌బ్యాడ్మింటన్ నేషనల్ చాంపియన్ షిప్ అండర్–15 బాలబాలికల పోటీలకు జిల్లాకు చెం దిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికైనట్లు ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు. షార్ప్ స్టార్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నుంచి తెలంగాణ రాష్ట్ర బాలుర జట్టుకు సీహెచ్ గోపాలక్రిష్ణ ఎంపిక కాగా, బాలికల జట్టుకు ఆర్.విష్ణుప్రియ ఎంపికై నట్లు పేర్కొన్నారు. ఈ ఇద్దరు క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున జాతీయస్థాయి పోటీల్లో పాల్గొం టారని తెలిపారు.

జిల్లావాసులకు కోచ్, మేనేజర్‌గా అవకాశం


లావణ్య


స్వరూపరాణి

రాష్ట్ర బాలికల జట్టు కోచ్‌తోపాటు మేనేజర్‌గా వ్యవ హరించే అవకాశం జిల్లావాసులకు లభించింది. కోచ్‌గా గోలేటికి చెందిన కుమ్మరి లావణ్య ఎం పిక చేయగా, మేనేజర్‌గా స్వరూపరాణిలను నియమించినట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు. ఈనెల 16 నుంచి 20 వరకు శ్రీరాంపూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు కోచ్‌గా, మేనేజర్‌గా వ్యవహరిస్తారని పేర్కొ న్నారు. షార్ప్ స్టార్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటే శ్వర్లు, కోశాధికారి శంకర్ తదితరులు అభినం దించారు.

ఐటీడీఏ ముట్టడిని విజయవంతం చేయండి

ఆసిఫాబాద్అర్బన్: ఆదివాసీల హక్కులను కాలరా స్తున్న ప్రభుత్వాలు, ఆదివాసీలకు ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు జరిగేలా చూడాలని ఈనెల 20న తలపెట్టిన ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆదివాసీ భారత్ మహాసభ జిల్లా అధ్యక్షుడు రాజేష్ కోరారు. జిల్లా కేంద్రంలో శుక్ర వారం ఆయన మాట్లాడారు. పెసా, 1/70, జీవో నం 3, 5వ షెడ్యూల్‌లో ఉన్న ఆదివాసీల హక్కు లను కాలరాస్తున్న ప్రభుత్వాలు, వారి చట్టాలను అమలు చేయకుండా నిర్వీర్యం చేసే పనిలో ప్రభు త్వాలు పని చేస్తున్నాయని ఆరోపించారు. నాయకు లు దేవురావ్, భీంరావ్ పురుషోత్తం పాల్గొన్నారు.

జాతీయ రాజకీయాల్లో కేసీఆర్ కీలకపాత్ర


కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు


పూజలు చేస్తున్న జెడ్పీటీసీ సంతోష్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచ్ సోమశేఖర్


కెరమెరి: కేక్‌కట్‌చేసి స్వీట్లు తినిపిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు

- జెడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి
- ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఆసిఫాబాద్అర్బన్: భవిష్యత్తులో జాతీయ రాజకీయాల్లో సీఎం కేసీఆర్ కీలకపాత్ర పోషిస్తారని జెడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి తెలిపారు. సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా జిల్లాకేంద్రంలోని తన నివాసంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావుతో కలిసి శుక్రవారం కేక్‌కట్ చేసి వేడుకలను నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పం పిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రా న్ని అభివృద్ధిలో దేశంలో ప్రథమ స్థానంలో నిలిపేం దుకు కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తు లో దేశ రాజకీయాల్లో కేసీఆర్ ముఖ్యపాత్ర పోషించ నున్నారన్నారు. ఎంపీపీ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని హజరత్ జమేదార్ బాబా దర్గా వద్ద మైనార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేసీఆర్ నిండునూరేళ్లు ఆరోగ్యంగా, సుఖ సం తోషాలతో ఉండాలని ప్రార్థనలు నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ నిసార్, ఎండీ అహ్మద్, షబ్బీర్, జకీర్ హుస్సేన్, జావిద్, ఇమ్రాన్, అమర్ బిన్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధుల కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. గంగాపూర్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంతోపాటు, నంబాల లోని ప్రసన్న పరమేశ్వర ఆలయంలో పూజలు చేశారు. జెడ్పీటీసీ సంతోష్, ఎంపీపీ సౌందర్య, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచులు అహల్యా దేవి, వినోద, సోమశేఖర్, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఉప సర్పంచులు శ్రీనివాస్‌గౌడ్, అశోక్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

కౌటాల: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. ఎంపీపీ విశ్వనాథ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాంతయ్య, రైతు సమితి మండల కన్వీనర్ బ్రహ్మయ్య, సర్పంచులు మౌనిశ్, రమేశ్, సోమ య్య, రేణుక, సునంద, సునీత పాల్గొన్నారు.

కెరమెరి: మండలంలోని వివిధ క్లస్టర్ల పరిధిలో ఉన్న 645 మంది ఉపాధి కూలీల ఆధ్వర్యంలో పని ప్రదే శాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు కేక్ కట్‌చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పం డ్లు పంపిణీ చేశారు. కేసీఆర్ పేరిట మొక్కలను నాటారు. ఎంపీపీ మోతీరాం, జెడ్పీటీసీ సెడ్మకి దుర్పతబాయి, వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం, ఎంపీడీ వో సత్యనారాయణ, తహసీల్దార్ సాయన్న, వైద్యా ధికారి వెంకటేశ్, ఫార్మసిస్ట్ ఖలీల్, ఈజీఎస్ ఏపీవో మల్లయ్య, ఈసీ బిక్యానాయక్, ఏపీఎం జగదీశ్వర్, సర్పంచ్ బైనాబాయి, న్యానేశ్వర్, జగన్నాథ్‌రావు, ఎంపీటీసీ ఇస్తేకార్, ఉపసర్పంచ్ నిసార్ ఉన్నారు.

కాగజ్‌నగర్‌రూరల్: చింతగూడ కోయవాగులో ఉపా ధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో ఈజీఎస్ సిబ్బంది కేక్ కట్ చేశారు. ఈసీ శ్రావణ్, టీఏ సో హెల్, కిశోర్, దేవంద్ర, రమాదేవి, సీఓ కృష్ణ, సావి త్రి, స్వరూపరాణి, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుల సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. సింగిల్‌విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, సంఘం జిల్లా అధ్యక్షుడు బోయిరె రమేశ్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె రహీం పాషా, కోశాధికారి పిడుగు అంకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన


మాట్లాడుతున్న ఎంఏ నదీమ్


అవగాహన కల్పిస్తున్న అధికారులు

కెరమెరి(ఆసిఫాబాద్): ఆయిల్‌పామ్ సాగుకు రైతు లు ముందుకు రావాలని ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి ఎంఏ నదీమ్ అన్నారు. కెరమెరి మండలం అనార్‌పల్లి గ్రామంలో శుక్ర వారం రైతులకు అవగా హన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. మొక్క ధర రూ.213 ఉండగా, రైతులకు ప్రభుత్వం రూ.20లకే అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో శ్వేత, రైతులు బాలాజీ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

కౌటాల: రైతులు ఆయిల్‌పామ్ పంటలు సాగు చేయ డంతో అధిక లాభాలు పొందవచ్చునని ఏవో పాల కుర్తి రాజేశ్ అన్నారు. మండలంలోని ముత్తంపేటలో శుక్రవారం రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లా డుతూ ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీపై డ్రిఫ్ ఇరిగేషన్ పైపులు అందిస్తోంద న్నారు. ఎకరాకు 57 మొక్కలు సబ్సిడీపై ఇస్తోందని పేర్కొన్నారు. ప్రతి రైతు 50 ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగు చేసుకోవచ్చని సూచించారు. ప్రతి సం వత్సరం అంతర పంటల సాగుకు రూ.4200 రైతుకు అందిస్తోందని తెలిపారు. అనంతరం రైతుబంధు సమితి క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వెంకటేశ్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు వసంత్‌రావ్, ఏఈవో దుర్గా భవాని, నాయకులు బండురావ్, నాందేవ్, సత్య నారాయణ, రవి, అంజన్న ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యత సాధించాలి

కౌటాల: ప్రతిఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత సాధిం చాలని కౌటాల టీజీబీ మేనేజర్ నరసింహస్వామి అన్నారు. మండలంలోని వైగాం గ్రామంలో శుక్ర వారం టీజీబీ ఆధ్వర్యంలో ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీఎస్పీ కేంద్రాల సేవ లను వినియోగించుకోవాలన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష, అటల్ పెన్షన్ యోజన పథ కాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిజిటల్ సేవలపై అవగాహన ఉండాలని తెలిపారు. బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలు చెల్లించి తిరిగి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మనోహర్, ప్రకాశ్, గజానంద్, పుండలిక్, బాబూరావ్, బావుజీ తదితరులు పాల్గొన్నారు.

దహెగాం: ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవ గాహన కలిగి ఉండాలని టీజీబీ మేనేజర్ నవీన్‌కు మార్ అన్నారు. మండలంలోని పంబాపూర్ గ్రామంలో దహెగాం టీజీబీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్ష రాస్యతపై శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో వారోత్సవాలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. బ్యాంకు లావాదేవీలు, డిజిటల్ అకౌంట్, పొదుపు, గ్రామస్తులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు

వాంకిడి: సీఎం కేసీఆర్ జన్మదినం పురస్కరించుకుని మండల కేంద్రం లోని పాత జీఎమ్ఆర్ జిన్నింగ్ మిల్లు మైదానంలో వాంకిడి వాలీబాల్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఎంపీపీ విమలబాయి, జెడ్పీటీసీ అజయ్‌కుమార్ హాజరై పోటీలను ప్రారంభిం చారు. లక్ష్మణ్ సేవా సదక్ సహకారంతో ఈ పోటీలు రెండు రోజులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.12 వేలు ఇవ్వనున్నట్లు పేర్కొ న్నారు. ఆసక్తి గల క్రీడాకారులు పోటీల్లో పాల్గొనాలని కోరారు. సర్పంచ్ బండె తుకారాం, ఎస్సై సాగర్, ఖమాన ఎంపీటీసీ హిర్రె ప్రవీణ్, లక్ష్మణ్ సేవా సదక్ నాయకులు అశోక్ మహోల్కర్, మడావి దౌలత్‌రావు, బీఆర్ ఎస్ నాయకుడు దీపక్ ముండె పాల్గొన్నారు.